# సీఎం కేసీఆర్‌తోనే సుభిక్ష పాలన

**● బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్**



శాంతినగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట/ గోల్నాక, నవంబర్ 16: సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రంలో సుభిక్షపాలన సాధ్యని నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో ముందున్న కాలేరు వెంకటేశ్ గురువారం గోల్నాక డివిజన్ శాంతినగర్‌లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్‌తో పాటు వందలాది మంది పార్టీ శ్రేణులతో కలసి ఆయన శాంతినగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, గత ఐదేండ్లుగా తాను చేసిన అభివృద్ధి పనులతో పాటు బీఆర్ఎస్ ఎన్నికల మ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు అడుగడుగునా మహిళలు మంగళ హారతులతో ఘనం గా స్వాగతం పలుకుతూ తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉన్నారు.

నల్లకుంటలో ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు అపూర్వ ఆదరణ లభించింది. డివిజన్‌లోని శివానందనగర్, వీధి నెంబర్ 7, 8, 9, ఎస్బీఐ లేన్ ప్రాంతాలలో ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి తనకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి తనను గెలిపించాలని కోరారు. అంబర్‌పేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు.



శాంతినగర్‌లో ముస్లిం సోదరుడిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాలేరు వెంకటేశ్



శాంతినగర్‌లో ముస్లింలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న కాలేరు వెంకటేశ్



శాంతినగర్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కాలేరు వెంకటేశ్



శాంతినగర్‌లో మంగళ హారతులతో కాలేరుకు స్వాగతం పలుకుతున్న మహిళలు



చాయ్ కలుపుతూ ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

## ఓటరు స్లిప్పుల పంపిణీ పరిశీలన



అంబర్‌పేట నియోజకవర్గంలో జరుగుతున్న ఓటరు స్లిప్పుల పంపిణీని నియోజకవర్గం ఈఆర్ఓ మారుతి దివాకర్ గురువారం పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ల పరిధిలో స్లిప్పుల పంపిణీ ఎలా జరుగుతుందని ఆయా పోలింగ్ స్టేషన్ బూత్ లెవెల్ సూపర్‌వైజర్లను అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా పంపిణీ జరగాలని ఆదేశించారు.

– అంబర్‌పేట, నవంబర్ 16

## ప్రచారంలో పిల్లలను వినియోగించొద్దు..

కాచిగూడ, నవంబర్ 16: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా 14 ఏండ్ల లోపు పిల్లలను అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు వాడుకుంటున్నాయని ప్రేరణ బాలల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కెనపల్లి లక్ష్మణాచారి రోపించారు. బుధవారం కాచిగూడలో లక్ష్మణాచారి మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలే ఎన్నికల ప్రచారంలో పిల్లలను మైకులు, పార్టీ జెండాలను పట్టుకోవడానికి వాడుకోవడం సిగ్గుచేటని, ఇలాంటి చర్యలు చట్టరీత్యా నేరమని ఆయన హెచ్చరించారు. పిల్లలను ఎన్నికల ప్రచారానికి వాడుకోవద్దని బాలల హక్కుల కమీషన్ సూచించినప్పటికీ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఈ విషయమై త్వరలో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## పోలింగ్ స్టేషన్ల పరిశీలన

అంబర్‌పేట, నవంబర్ 16 : అంబర్‌పేట నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్లలో అన్ని సౌకర్యాలు కల్పిచారా? లేదా? అనే విషయమై నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు యతీంద్ర ప్రసాద్ గురువారం పరిశీలించారు. నియోజకవర్గం ఈఆర్ఓ మారుతీ దివాకర్, ఏఆర్ఓ పి.రవీందర్‌లతో కలిసి పరిశీలకులు అన్ని పోలింగ్ స్టేషన్లకు వెళ్లి పరిశీలించారు. ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## బీఆర్ఎస్‌లోకి చేరికలు



అసోసియేషన్ ప్రతినిధులకు
గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, నవంబర్ 16: భాగ్యనగర్ గార్బేజ్ ఆటో టిప్పర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పలువురు గురువారం బీఆర్ఎస్ నేత పి.గెల్వయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అసోసియేషన్ ప్రతినిధులు కె.అర్జున్, పి. శివ, హన్మంతు, బి.పరశురాములు, పి.శ్రీనివాస్, జె.నవీన్, జె.రాజు, శంకర్, బి.మునీందర్, వీరేశ్, ఎం. రామానుజం తదితరులకు ఎమ్మెల్యే గులాబీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరోసారి కాలేరు వెంకటేశ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

## రెండోసారి గులాబీ జెండా ఎగురడం ఖాయం



సఫాయి కార్మికురాలిని ఓటు వేయాలని అభ్యరిస్తున్న
మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేశ్ తదితరులు

కాచిగూడ, నవంబర్ 16: సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే రెండవసారి అంబర్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాయని గోల్నాక మాజీ కార్పొరేటర్, అంబర్‌పేట ఎమ్మెల్యే సతీమణి కాలేరు పద్మావెంకటేశ్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలని కోరుతూ డివిజన్‌లోని బర్కత్‌పుర, తదితర ప్రాంతాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేరు పద్మ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు గడప గడపకూ విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపు నిచ్చారు. గత 15 ఏండ్లల్లో లేని అంబర్‌పేట అభివృద్ధి..కేవలం నాలుగున్నర ఏండ్లల్లోనే ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అభివృద్ధి చేశాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి, ప్రతిభ, పట్లూరి సతీశ్, శ్రీకాంత్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్‌పేటలో బలమైన శక్తిగా బీఆర్ఎస్ పార్టీ ..



అంబర్‌పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఎదిగిందని గోల్నాక బీఆర్ఎస్ వార్డు సభ్యుడు గండికోట జనార్దన్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలని కోరుతూ గోల్నాకలోని పలు బస్తీలలో గురువారం ప్రచారం నిర్వహించి, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. లింగంగౌడ్, దేవేందర్, బుచ్చిరెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

– కాచిగూడ, నవంబర్ 16

**COLLEGE OF LAW FOR WOMEN**

AMS, F2, 2-2-18/50, D.D. Colony, Hyd- 13.

**ADMISSION TO CATEGORY "B" SEATS (2022-2023)**

| Course | Sanctioned Intake | Category 'B' Seats |
|---|---|---|
| B.A. LL.B (5YDC) | 60 | 12 |
| LL.B (3YDC) | 60 | 12 |
| LL.M (Labour and Employment Laws) | 20 | 4 |
| LL.M (Constitutional Law) | 20 | 4 |

Qualified candidates may appear with original documents on or before 30th November, 2023

Contact Secretary: 040-27424958, Email ID: collegeoflaw.ams @gmail.com